21.2.1997 శుక్రవారం 12 పేజీలు సంపుటి:69 సంచిక:8 విడిప్రతి రూ.2.00లు Phone: 27354 Regd. No. HNL 18


# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి



నిర్మల వక్కపొడి
మ్యానుఫ్యాక్చరింగ్ కంపెని - నెల్లూరు. A.P
1 రూపాయి P.T. వక్కపొడి రుచి చూడండి
Phones : STD : 0861 - 23795; 23796; 24796


మద్యమంటే ముద్దా? చేదా?


## ఎంతకాలమీ సస్పెన్స్?

మద్య నిషేధంపై రాష్ట్ర ప్రభుత్వ తట పటాయింపు వైఖరి చాలా అనర్థాలకు దారి తీస్తోంది. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ సమస్యను కావాలనే నాన వేస్తున్నట్లుంది! మద్య నిషేధాన్ని సడలించే నిర్ణయం తీసుకోవ డానికి ఆయనకు సాహసం చాలడం లేదు; అట్లని ఆ ఆలోచన విరమిస్తున్నట్లు ప్రకటించ లేక పోతున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం వద్దను కొంటున్నదో లేక ఆర్థిక సమస్యల పరిష్కారానికి మద్యమే ముద్దు అని భావిస్తున్నదో అర్థం కావడం లేదు. మంత్రులు మాత్రం నేరుగా చెప్పేస్తున్నారు - మద్యం వచ్చేది ఖాయమని; ముఖ్య మంత్రి కూడా మద్యం రాదని చెప్పడం లేదు; ఎప్పుడు వస్తుంది, ఏ రూపంలో వస్తుందన్న అంచనాలతో జనం కాలక్షేపం చేస్తున్నారు. బస్టాండుల్లో అదే ప్రస్తావన; రైలెక్కినా అదే చర్చ. ఎవరికి తోచింది వారు మాట్లాడు కొంటున్నారు. ఈ సస్పెన్స్ ఎందుకో, ఎంత కాలమో అర్థం కావడం లేదు.

కేవలం ఆర్థికావసరాలతో మద్యం పునః ప్రవేశాన్ని ప్రతిపాదిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం; రాజకీయ పరిణామాల భయంతో వెనక్కు తగ్గుతూంది. ఈ విషయంలో చంద్రబాబు చాలా తెలివిగా వ్యవహరి స్తున్నారు. అప్పుడొక మాట, అప్పుడొక ప్రకటనగా మద్య నిషేధంపై చర్చను సజీవంగా వుంచుతూ - ప్రజల్లో పట్ల ఉత్సుకత చచ్చి పోయేట్లు చేయడం; విధిలేని పరిస్థితుల లోనే దానికి పూనుకోవలసి వస్తుందనే సానుభూతి సృష్టిస్తున్నారు. రాష్ట్రం దివాలా స్థితికి మద్యం ఒక్కటే కారణమన్న ప్రచారం బలపడ డానికి ఒక వ్యూహం ప్రకారం ప్రవర్తిస్తున్నాడు ముఖ్యమంత్రి. ప్రతి నెల చివరి వారంలో జీతాలకు డబ్బు లేదనే వార్తలు పత్రికల్లో వచ్చేట్లు చేయడం ఇందులో భాగమే. కాని ఏ నెల కూడా ఒకటో తేది జీతాలకు డబ్బు చాలకుండా పోయింది లేదు. ఇదంతా పెద్ద డ్రామాగా కన్పిస్తుంది!

మద్యం లేకుండా ఏ రాష్ట్రమూ

కొరవ 7 పేజీలో



అంతస్తుల తారతమ్యాలు విస్మరించి, అందర్నీ ఒప్పించి, ఒకటైన అపూర్వ ప్రేమికుల జంట!

(విశేషవ్యాసం - 2 పేజీలో)

## ఎన్టీఆర్ పేరు వింటేనే ఎందుకంత చిరాకు?

ఎన్టీఆర్ పేరు వింటేనే ముఖ్య మంత్రి చంద్ర బాబుకు చిరాకెత్తి పోతూందిప్పుడు. పార్టీ పరంగా కాని, పరిపాలనా పరంగా కాని ఆ వూసు వినడానికే ఇష్టం కావడం లేదాయనకు. తనను ఎన్టీఆర్‌తో పోల్చినా; ఎన్టీఆర్ అయితే ఇట్లా చేసి వుండే వాడని తన దగ్గర ఎవరైనా అన్నా; ఎన్టీఆర్ తలపెట్టిన పథకాలు, కార్యక్రమాల గురించి ఎవరైనా ప్రస్తావించినా శివమెత్తి పోతున్నా రాయన.

17 తేది జరిగిన ఎమ్మెల్యేల సమావేశంలో కడప లోకసభ సభ్యుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి; చంద్ర బాబుకు మధ్య జరిగిన అనవసర వాగ్వివాదానికి కారణమిదే. ఆ సమావేశంలో రాజశేఖర రెడ్డి తప్పుగా మాట్లాడిన మాట కాని, వాడిన పరుష పదజాలం కాని ఏదీ లేదు. సిటీ కేబుల్ వారు ఈ సమావేశాన్ని ప్రత్యక్షంగా ప్రసారం చేయడంతో హైదరాబాదులో కొన్ని వేల మంది ఆ సంఘటనను స్వయంగా తిలకించ గలిగారు.

ఈ సమావేశంలో వైఎస్ - గాలేరు నగరి ప్రాజెక్టుకు మీ మామగారు ఎన్టీఆర్ శంకుస్థాపన చేశారు అనగానే ముఖ్య మంత్రి రచ్చ పెట్టుకున్నారు. మామగారు అన్న పిలుపులో అసభ్యత, అభ్యంతర పెట్టదగింది ఏమి వుంది? అది విమర్శ క్రింద కూడా పరిగణనకు రాదు. రాజకీయాలలో బంధుత్వాలతో పిలుపులు అత్యంత సహజం. రాజీవ్ గాంధీ విషయంలో ఇందిరమ్మను; ఇందిరా గాంధీ విషయంలో నెహ్రూను పార్లమెంట్‌లో పలువురు, పలుసార్లు ప్రస్తావించే వారు.

ఆ చిన్నమాటకు అంత పెద్ద రభస పెట్టుకున్నాడంటే - చంద్ర బాబుకు ఎన్టీఆర్ పేరు వింటేనే అంత కంపరంగా వుందని భావించాలి. తెలుగు దేశం పార్టీపైన, ప్రభుత్వం మీద ఎన్టీఆర్ ముద్రను పూర్తిగా తుడిచి పెట్టేయాలనే పట్టుదల కన్పిస్తున్న దాయనలో! హైదరాబాదులోని పార్టీ ఆఫీసులో ఎక్కడా ఎన్టీఆర్ బొమ్మ లేదు; ఏ నినాదంలోనూ ఆ వూసు లేదు; ఎన్టీఆర్ ప్రారంభించిన కార్యక్రమా లన్నింటినీ దాదాపుగా రద్దు చేసేశారు; ఎన్టీఆర్ జన్మదినాన్ని మహానాడుగా నిర్వహించే సాంప్రదాయానికి స్వస్తి పల్కేశారు. రాష్ట్రంలోని ఏ సంస్థ లేదా ప్రాజెక్టుకూ ఎన్టీఆర్ పేరు పెట్టె ఆలోచన చేయడం లేదు. ఎన్టీఆర్ విగ్రహాల స్థాపన సంగతి మర్చిపోయారు. జిల్లాలలోని పార్టీ కార్యాలయాలలోనే కాకుండా ప్రభుత్వ సమావేశ మందిరాల నుంచీ ఎన్టీఆర్ ఫోటోలు తొలగించి వేశారు. ఒక పథకం ప్రకారం ఈ పనులు జరుగు తున్నాయి. ఎన్టీఆర్ వ్యక్తిత్వాన్ని కీర్తించే చర్యల వల్ల తాను మరుగున పడిపోతానన్నది చంద్ర బాబు భయం.

కొరవ 7 పేజీలో


A LION IN THE CEMENT WORLD
సిమెంటు రంగంలో రారాజు
ప్రియాసిమెంట్
ప్రియదర్శిని సిమెంట్ లిమిటెడ్ వారి ఉత్పాదన

# ప్రపంచ ప్రేమకథల్లో ప్రియాంక చిరంజీవి!

అందంలో హిందీ సినిమా తారలు సైతం ఆమె కొనగోటికి సరిరారు; అంతస్తులో ప్రపంచ దేశాల సరసన పదిలమైన స్థానమామెది; ఆమె సరేనంటే విశ్వంలోని ఏ కుబేర సంతతి - జీవిత సహచర్యం చేయడానికి సందేహించదు. అయినా ఆమె ఒక సామాన్య కుటుంబీకుణ్ని వలచింది; బ్రతుకుకు తోడుగా పిలిచింది; భరతమాత కీర్తి కిరీటంలో మణిమకుట మనదగిన నెహ్రూ మునిమనుమరాలు; ఎనభైకోట్ల భారత జనావళికి అమ్మగా ఆరాధన లందుకొన్న ఇందిరమ్మ ముద్దుల మనుమరాలు; ఘనతర నేత రాజీవ్‌గాంధీ గారాల పట్టి.

కుటుంబ గౌరవంలో, అందంలో, గుర్తింపులో బ్రిటిష్ యువరాణి డయానా వంటి



ఇందిరమ్మ, ఫిరోజ్‌ల పెండ్లి

పెళ్లాడింది. ప్రపంచ గుర్తింపుకు అర్హత కల్గిన అతి కొద్ది ప్రణయ గాథల్లో ఆమె కథ కూడా చిరకీర్తి నార్జిస్తుంది.

ఆమె - ప్రియాంక గాంధీ; యువతులతో పోల్చదగిన ప్రియాంక గాంధీ - ఒక సాధారణ యువకుణ్ని, ప్రేమించడమే ఒక వింత అయితే - తమ ప్రణయాన్ని తన తల్లి చేత ఒప్పించి, మెప్పించి, పరిణయ మాడడం మరీ విస్మయకర విశేషం.

రాజీవ్‌గాంధీ బ్రతికి వున్నప్పుడే ప్రియాంక - రాబర్ట్ వదేరాపై మనసు పడిందట. వీరిద్దరూ ఢిల్లీలోని బ్రిటిష్ స్కూలులో సహాధ్యాయులు; ఒక ఇటాలియన్ ఇంట జరిగిన విందులో ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది; అది ప్రణయంగా పల్లవించింది; పరిణయంగా వికసించింది. మొన్న 18తేది వీరిద్దరూ ఒక జంటగా మారారు. పెళ్లి అయిన

**మూడు తరాలుగా ఆ ఇంట జరిగిన వన్నీ ప్రేమ పెళ్లిళ్లే; మతాంతర పరిణయాలే!**

ప్రక్కరోజే తల్లి సోనియాను విడిచి - తమ స్వంత ఇంటికి వెళ్లిపోయారు.

మొరాదాబాద్‌లో ఒక మోస్తరు సంపన్న కుటుంబం రాబర్ట్ వదేరాది; అతడి తండ్రి రాజేందర్‌కు కంచు సామాన్ల వ్యాపారం; చేతితో చేసిన క్యాండిల్ స్టాండ్స్, చిన్న విగ్రహాలు, యాష్‌ట్రేల వంటివి ఎగుమతి చేస్తుంటారు. ఢిల్లీలో, మొరాదాబాద్‌లో వారికి స్వంత ఇళ్లున్నాయి. వారిది మత సహనం కల్గిన కుటుంబం, రాబర్ట్ తండ్రి హిందు; తల్లి - క్రిస్టియన్; అన్న రిచర్డ్ సైరా అనే ముస్లింను పెళ్లాడారు. అందరూ కలిసి ఒకే ఇంట్లో వుంటున్నప్పటికి అతడి తల్లి చర్చికి, తండ్రి దేవాలయానికి వెళ్తారు; వదిన మహమ్మదీయ మతాచారాలు పాటిస్తుంది. వారి కుటుంబం గురించి మొరాదాబాద్‌లో ఎవరికీ తెలియదు. మూడేళ్ల క్రితం ప్రియాంకతో వదేర



రాజీవ్, సోనియాల కళ్యాణం

ప్రణయ కథ పత్రికలలో వచ్చినప్పుడు - ఎవరీ వదేరా? అని అందరూ వెతుక్కున్నారు. అంతటి అనామక కుటుంబం వారిది. అటువంటి యువకుడితో ప్రియాంక పరిణయ మంటే - ప్రేమ గుడ్డిదని పెద్దలు వూరికే అనలేదు కదా?

రాబర్ట్ ఇప్పుడు ఢిల్లీలో తమ వ్యాపార వ్యవహారాలు చూసుకొంటున్నారు; ప్రియాంక సైతం అతడికి చేదోడు వాదోడుగా వుండబోతూంది. రాబర్ట్ మంచి నృత్యకారుడు. ఒయాసిస్ డిస్కో థెక్‌లో తరచూ డ్యాన్స్ చేస్తుంటాడు. ఇప్పుడతడికి ఆ స్వేచ్ఛ వుండదు; ఎన్‌పిజి సంరక్షణలో అతి జాగ్రత్తగా

కొరవ 7 పేజీలో


దంత పరిరక్షణకు
నూతన చిరునామా. డా॥ తనూజ B.D.S.,

**దంత వైద్యశాల**

15/57, బృందావనం, మధురా స్వీట్స్ ఎదురుగా, నెల్లూరు -1

నూతన ప్రారంభం 20-2-97

*Inaugurated by*
శ్రీ ఆనం వివేకానంద రెడ్డి గారు
నెల్లూరు మున్సిపల్ ఛైర్మన్

*Equipment Switch on by*
డా॥ జి. కొండారెడ్డి B.D.S., గారు
డెంటల్ సర్జన్

*Chief Guest*
శ్రీ వేనాటి మునిరెడ్డి గారు
అధ్యక్షులు, నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ

20-2-97 మా దంత వైద్యశాల ప్రారంభోత్సవమునకు
మా ఆహ్వానాన్ని అందుకొని విచ్చేసిన
ముఖ్య అతిథులకు, డాక్టర్లకు, బంధుమిత్రులకు
హితులకు, సన్నిహితులకు మా కృతజ్ఞతాభివందనములు



డా॥ తనూజ
డెంటల్ సర్జన్

# తెలుగుగంగ ఉద్యమం రైతాంగానికి అత్యవసరం!

తెలుగు గంగ ప్రాజెక్ట్ క్రింద నెల్లూరు జిల్లాకు సాగు నీరందించే ఉప కాలువల త్రవ్వకాన్ని నేర్పుగా వెనక్కి నెట్టడానికి తెలుగు దేశం ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గ ప్రయత్నాన్ని రైతులందరూ కలిసి ఎదుర్కోవలసిన అవసరం వుంది. నివురు కప్పిన నిప్పువలె వుండిన ఈ సమస్యకు మాజీ మంత్రి శ్రీ పసల పెంచలయ్య గారి పూది నిప్పు సెగ రగిలించారు.

తెలుగు గంగ పథకంలో సాగునీటి సరఫరా అంతర్భాగం. నెల్లూరు జిల్లాలోని రెండున్నర లక్షల ఎకరాలకు; చిత్తూరుకు చెందిన 30వేల ఎకరాలకు దీని ద్వారా నీటి సరఫరా జరగాలి. అందుకొసమే సోమశిల సామర్థ్యం 73 టిఎంసిలకు పెంచి, బృహత్తరమైన కండ్లేరు రిజర్వాయర్ నిర్మించారు. పొలాలకు నీరు పారించడం కోసం తెలుగు గంగ కాలువ నుంచి 10 బ్రాంచి కాలువలు త్రవ్వాలి. దీని కవసరమైన సర్వేలు, ఇంజనీరింగ్ డిజైన్లు, భూసేకరణ ఎప్పుడో జరిగిపోయాయి. అనుకున్న పథకం ప్రకారం - ప్రధాన కాలువ నిర్మాణ సమయంలోనే ఈ పదిచోట్లా తూములు నిర్మించి వుండాలి. కాని, రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం; మద్రాసుకు అర్జెంటుగా నీళ్లివ్వాలనే తొందరలో ఆ తూములు లేకుండానే కాలువ నిర్మాణం పూర్తి చేసేశారు. ఇప్పుడు బ్రాంచి కాలువల నిర్మాణం మొదలు పెట్టాలి. ఈ దశలో రాష్ట్ర ప్రభుత్వం - బ్రాంచి కాలువల స్లూయిస్ - ప్రధాన కాలువ అడుగు భాగం నుంచి 3 మీటర్ల ఎత్తులో వుంచాలని ఆదేశించింది. దారుణమైన మోసం ఇది. బ్రాంచి కాలువలు - ప్రధాన కాలువ అడుగు భాగం నుంచి మొదలైతే నీటి ప్రవాహం సక్రమంగా జరుగుతుంది. 10 అడుగుల ఎత్తు నుంచి తూము కడితే - ప్రధాన కాలువలో అంత లోతున నీళ్లు నిల్వ వుండి, ఆ పైన ప్రవాహం వస్తే తప్ప బ్రాంచి కాలువలకు నీళ్లు ఎక్కవు. నెల్లూరు రైతుల నీటి అవసరాలు ఎటుపోయినా, మద్రాసుకు మాత్రం నికరంగా నీరు పారించేందుకు అధికార్లు పన్నిన ఎత్తుగడ ఇది.

> **జనార్ధనరెడ్డి గారు పూనుకొంటే ప్రభుత్వం దిగివస్తుంది!**

సెక్రటేరియేట్‌లో, ఉన్నత స్థానంలో వున్న కొసలరాం అనే ఐఏఎస్ అధికారి పన్నిన కుట్ర ఇదని చెప్తున్నారు. కొసలరాం తమిళుడు; అతడికి, తమిళనాడులోని అధికార్లకు సన్నిహిత సంబంధాలున్నాయి. బ్రాంచి కాలువలు ప్రధాన కాలువ అడుగు భాగంలో మొదలైతే - రైతులు బలవంతగానైనా నీటిని తమ పొలాలకు పారించు కొంటారని; భవిష్యత్తులో మద్రాసుకు నీరు చేరడం అసంభవమౌతుందని భయపడి, తెలివిగా ఈ లెవల్ మార్పు నిర్ణయం చేయించారట ఆయన. ఈ రాష్ట్రంలో వుండి, ఈ రాష్ట్ర ప్రజల సొత్తు తింటూ, వారికే ద్రోహం చేయడానికి ఆయనకు మనసెట్లా ఒప్పిందో తెలియదు మరి!

దీనిపై తక్షణ ఉద్యమం అవసరం. లెవల్‌ను కాలువ క్రిందకు దించడంతో పాటు - బ్రాంచి కెనాల్స్ త్రవ్వడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించేటట్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయవలసిన అవసరం వుంది. ఈ ఏడాది బడ్జెట్‌లో ఇందుకోసం ఒక్క చిల్లిగవ్వ కూడా కేటాయించలేదు. ఇప్పటికే వీటి పని ఐదారేళ్లు ఆలస్యమైంది. ఇంకా నిధుల కేటాయింపు జరగకుంటే ఇవి శాశ్వతంగా కాగితాలపైనే నిల్చి పోతాయి.

పెంచలయ్య చాలా

కొరవ 7 పేజీలో

# జక్కా వెంకయ్య గారి అభ్యుదయం ఇంత అనాగరికమైనదా?

"ఎప్పుడు అవకాశం దొరుకుతుందా, మాపై రాయి విసరడానికి అన్నట్లు కాచుకొని వుంటారు మీరు; ఆధారం లేని ఆరోపణలకు అభూత కల్పనలు జోడించి మాపై లేనిపోనివి వ్రాయడం మీకలవాటైపోయింది" అని జమీన్‌రైతును నిలదీశారు సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీ జక్కా వెంకయ్య - ఈ మధ్య ఒక సందర్భంలో! సిపిఎం పార్టీ చేసే తప్పుడు పనులను విమర్శిస్తే సహించలేరాయన; అటువంటిది ఆ వెంకయ్యగారే ప్రోత్సహించిన ఒక దుర్మార్గం గురించి వ్యాఖ్య చేస్తే ఆయన ప్రతి స్పందన ఎంత తీవ్రంగా వుంటుందో మేము వూహించగలం; కాని తప్పడం లేదు. ఒక సిపిఎం నేతగానే కాదు - సభ్యత, మానవత్వం వున్న సగటు పౌరుడు కూడా చేయరాని దుష్కృతానికి పాల్పడ్డారాయన.

దామరమడుగు సిపిఎం కంచుకోట. వారి అనుమతి లేనిదే కాకి కూడా అరవడానికి భయపడ్తుం దక్కడ. కె. జయరామయ్య అనే భూస్వామి ఆ గ్రామంలో సిపిఎం దళపతి. వెంకయ్య గారి కుడి భుజం. పేదల పార్టీ కార్యకర్తగా జీవిత మారంభించి మిలియనీర్‌గా, మారుతీకారు ఓనర్‌గా ఎదిగిన "శ్రమజీవుల రక్షకు" డాయన. ఆయన పెద్ద కూతురు సావిత్రి - ఎదురింటి కలికి శ్రీనివాసులు రెడ్డిని ప్రేమించింది. కులాలు వేరని, తమ ఆస్తికి సరితూగడని దాన్ని వ్యతిరేకించాడు ఈ కమ్యూనిస్ట్ భూస్వామి. కాని ఆమె విన్పించు కోలేదు; మద్రాసుకు పారిపోయి పెళ్లాడింది. రెండేళ్లకు పైగా అక్కడే కాపురముండినారు వారు. ఆమె తండ్రి ఎప్పుడు వారి వైపు తొంగి చూడలేదు. మొన్న డిసెంబరాఖరులో ఆమె, తన భర్తతో కలిసి దామరమడుగుకు తిరిగి వచ్చిందట. భర్తది ఆ ఇంటికి ఎదురిల్లే; అయినా తండ్రి, తల్లి ఆమెను పలకరించ లేదు. జనవరి 19 తేది ఆమె భర్త ఏదో పని మీద మద్రాసు వెళ్లాడట. ఎదురుగా వున్న తల్లిని పలకరించి వద్దామని,

> **దామరమడుగు యువతి హత్యలో సిపిఎం ప్రమేయం - దాచిపెట్టడానికి అరాచక ప్రయత్నం!**


కొరవ 7 పేజీలో


సింహపురిలో అత్యంత అధునాతన మరియు పూర్తిస్థాయి దంత వైద్యశాల

**SVS డెంటల్ హాస్పిటల్**

S.V.S. DENTAL HOSPITAL

మద్రాసు బస్టాండ్ వద్ద, హోటల్ సూర్యా ఇంటర్నేషనల్ ప్రక్కన, నెల్లూరు -3



డా॥ వి. సత్యనారాయణ రెడ్డి B.D.S., F.C.I.P.,

19-2-97 తేది బుధవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమమునకు మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన మాజీ మంత్రివర్యులు టి. రమేష్ రెడ్డి గారికి, నెల్లూరు మున్సిపల్ ఛైర్మన్ శ్రీ ఆనంవివేకానందరెడ్డి గారికి, చంద్రగిరి యం.యల్.ఎ. శ్రీ నారా రామ్మూర్తి నాయుడు గారికి, ప్రముఖ ENT సర్జన్ డా॥ వై. సంజీవరావు గారికి మరియు డాక్టర్లకు, బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు మా హృదయ పూర్వక ధన్యవాదములు.



డా॥ ఉమాభాను B.D.S.

**SVS దంత వైద్యశాల అందించే వైద్య సౌకర్యములు**

- ఎత్తు మరియు వంకర పళ్ళను క్లిప్పుల ద్వారా సరిచేయుట మరియు చిన్న వయస్సులోనే గుర్తించి నిరోధించుట.
- పళ్ళ మధ్య సందులను, విరిగిన మరియు రంగుమారిన పళ్ళకు కాస్మెటిక్ డెంటల్ ట్రీట్‌మెంట్
- పిప్పిపన్నుతో బాధపడుతున్న వారికి పన్ను తీయకుండా రూట్‌కెనాల్ ద్వారా చికిత్స
- నోటి దుర్వాసన, చిగుళ్ళనుంచి రక్తం, చీము కారి పళ్ళు కదలి బాధపడుతున్న వారికి పెరియోడాంటల్ చికిత్స
- ప్రమాదంలో విరిగిపోయి నల్లబడిన పళ్ళకు ఎండోడాంటిక్‌ట్రీట్‌మెంట్ మరియు కాప్ ద్వారా చికిత్స
- పళ్ళు లేనివారికి ఫిక్స్‌డ్‌పద్ధతిలోపళ్ళు కట్టుట
- పిల్లలలో పిప్పి పళ్ళు రాకుండా అరికట్టుటకు నిరోధక పద్ధతులు
- గుట్కా, పొగాకు నమలడం, చుట్ట, బీడి, సిగరెట్ తాగే అలవాటు వున్న వారిలో నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం వున్నందున దంత వైద్య పరీక్ష ద్వారా ముందుగానే గుర్తించుట.
- డెంటల్ ఎక్స్-రే సదుపాయం.

STERILIZATION WITH ELECTRONIC HOT AIR STERILIZER AND AUTO CLAVE

# మాతృదేవోభవః



నిర్యాణం: 1995 మార్చి 1 తేది

స్వర్గీయ

## శ్రీమతి రుక్మిణమ్మ

( స్వర్గీయ తిక్కవరపు బాబురెడ్డిగారి ధర్మపత్ని )

★ ★ ★

**మా మాతృమూర్తి ద్వితీయ వర్ధంతి**

సందర్భంగా

ఆమె ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...

ఆమె ఆత్మీయులైన వారందరికీ

ఆ మాతృదేవత ఆశీస్సులు కోరుకుంటూ...

\- డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి

యం.పి. ( లోక్‌సభ )

కుటుంబ సభ్యులు